

సంగారెడ్డి జీజీహెచ్‌లో నిరసన తెలుపుతున్న వైద్యులు

వైద్యుల నిరసన గళం

కోల్‌కత్తాలో వైద్యురాలిపై హత్యాచార ఘటనపై ఆందోళనలు

నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్

ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో నిలిచిన ఓపీ సేవలు.. రోగులకు ఇబ్బందులు



సంగారెడ్డి జీజీహెచ్‌లో వేచి ఉన్న రోగులు



జహీరాబాద్‌లో పోలీసులకు వినతిపత్రం అందజేస్తున్న వైద్యులు

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 17 : పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటనకు నిరసనగా సంగారెడ్డిలోని జీజీహెచ్‌లో తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్(టీజీజీడీఏ), తెలంగాణ టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్(టీటీజీడీఏ), ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) మంజీర ఆధ్వర్యంలో వైద్యులు నిరసన తెలిపారు. గంటసేపు ఓపీ సేవలు నిలిపేసి ఓపీ బ్లాక్ వెలుపల డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది నిరసన తెలిపారు. అనంతరం జీజీహెచ్ నుంచి ఎస్పీ ఆఫీస్ చౌరస్తా వరకు ఫ్లకార్డులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య సంఘాల నాయకులు డా.గోవింద్, డా.షబ్బీర్, డా.విష్ణువర్ధన్‌లు మాట్లాడుతూ రోగుల ప్రాణాలు రక్షించే వైద్యుల ప్రాణాలకే రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. మహిళలపై అత్యాచారం సరికాదని, వారికి మరణ శిక్షే సరైందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల డాక్టర్లకు రక్షణ కల్పించాలని, పోలీసు ఔట్ పోస్టులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డా.శ్రీనివాస్‌నాయక్, డా.అశోక్, డా.ఫణి, డా.లావణ్య, డా.రాము, డా.నాగలక్ష్మి, డా.సురేశ్‌కుమార్, డా.శంకర్, డా.వీరాంజనేయులు, మెడికోలు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలకు తీవ్ర అంతరాయం

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు, క్లినిక్‌లలో ఓపీ సేవలు నిలిపివేయడంతో వైద్య సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జీజీహెచ్‌లో గంట పాటు ఓపీ సేవలు నిలిచిపోవడంతో ఓపీ రిజిస్ట్రేషన్, డాక్టర్ల గదులు నిర్మానుష్యంగా మారాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన రోగులు, గర్భిణులు, చిన్నారులు మాత్రం ఇబ్బందిపడ్డారు.

బెంగాల్ సీఎం దిష్టిబొమ్మ దహన

జూనియర్ డాక్టర్‌పై హత్యాచార ఘటనను నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో విద్యార్థులతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించారు. కొత్త బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించి బెంగాల్ సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఏబీవీపీ మెదక్ విభాగ్ సంఘటన కార్యదర్శి బోడ లక్ష్మణ్ మాట్లాడుతూ, నగర కార్యదర్శి మహేశ్, వెంకట్, దినేష్, శశాంక్, నిఖిల్, భారతి తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ పట్టణంలో..

జహీరాబాద్: కలకత్తా వైద్యురాలి హత్యాచారానికి నిరసనగా జహీరాబాద్ పట్టణంలో ప్రభుత్వ, ప్రవేటు ఆస్పత్రులకు చెందిన వైద్యులు, వైద్య సిబ్బంది, ఆందోళన చేపట్టారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. హత్యాచార ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించి నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం వైద్యులకు రక్షణ కల్పించాలని పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు.

నిరసనల్లోనూ..
విధి నిర్వహణ మరువలేదు

సంగారెడ్డిలోని గాయత్రీ ఆస్పత్రిలో అత్యవసర శస్త్రచికిత్స

డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబసభ్యులు

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 17 : ఓవైపు వైద్యులు నిరసనలో ఉండగా.. మరోవైపు అత్యవసర శస్త్రచికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచారం ఘటనకు నిరసనగా సంగారెడ్డిలో ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాల వైద్యులు శనివారం ఆందోళనలు చేశారు. అదే సమయంలో పట్టణంలోని మంజీరనగర్‌కు చెందిన ఆశ్రిత (14)కు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో తల్లిదండ్రులు గాయత్రీ చిన్నపిల్లల దవాఖానాకు తీసుకొచ్చారు. వైద్య పరీక్షల్లో బాలికకు అపెండిసైటిస్ ఉందని, వెంటనే ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని గుర్తించారు. దీంతో, డాక్టర్లు చక్రపాణి, శ్రీనివాస్‌కార్తీక్, అనుదీప్ బృందం బాలికకు శస్త్రచికిత్స చేసి బాలికకు ప్రాణాపాయం తప్పించారు. అత్యవసరంగా శస్త్రచికిత్స చేసిన డాక్టర్లకు బాలిక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



అత్యవసర శస్త్రచికిత్స చేస్తున్న వైద్యులు

మెదక్‌లో భారీ ర్యాలీ

మెదక్ కల్చరల్, ఆగస్టు 17: కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచారానికి నిరసనగా మెదక్ జిల్లా కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య సిబ్బంది శనివారం ఆందోళన చేశారు. ఐఎంఏ కార్యాలయం నుంచి రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపీ సేవలు నిలిపివేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ కార్యదర్శులు, సభ్యులు డాక్టర్లు పెంటాగౌడ్, విజయ్ కుమార్, నవీన్ కుమార్ మాట్లాడుతూ ఇతర ప్రభుత్వ అధికారులకు రక్షణ కల్పించినట్టే డాక్టర్లకు కూడా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రైవేట్ డాక్టర్లు, మెడికల్, ల్యాబ్ అసోసియేషన్ సభ్యులు సంగమేష్, నయీమొద్దీన్, శేషాచారి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంసీహెచ్, జిల్లా ఆస్పత్రిలో..

మెదక్ జిల్లా ఆస్పత్రి, మాతా, శిశు సంరక్షణ కేంద్రం ఎదుట శనివారం భోజన విరామం సమయంలో వైద్యులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు డా. శివదయాల్ మాట్లాడుతూ కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటన జరిగి వారం గడుస్తున్నా చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఆసుపత్రి సమన్వయకర్త డాక్టర్ కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ ఆస్పత్రుల్లో ఇలాంటి ఘటనలు భయాందోళనకు గురిచేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.





మెదక్ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది.. మెదక్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన తెలుపుతున్న డాక్టర్లు, సిబ్బంది

కొత్త పంచాయతీలకు
ఎన్నికలు జరిగేనా?

ఉమ్మడి జిల్లాలో 46 కొత్త జీపీలు

గెజిట్ విడుదలైనా.. ఎన్నికలపై స్పష్టత కరువు

తేలని వార్డుల విభజన, రిజర్వేషన్లు

మెదక్, ఆగస్టు 17: ఓవైపు గ్రామ పంచాయతీ ఎన్నికలకు కసరత్తు మొదలైన వేళ.. కొత్త పంచాయతీలకు ఎన్నికలు జరిగేనా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో కొత్తగా 46 గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేస్తున్నట్టు ఇటీవల ప్రకటించిన ప్రభుత్వం.. తాజాగా అందుకు సంబంధించిన గెజిట్‌ను వెలువరించింది. ఇంతకుముందు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 1,615 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. సిద్దిపేటలో 499, సంగారెడ్డిలో 647, మెదక్‌లో 469 జీపీలు ఉన్నాయి. కొత్తగా సిద్దిపేటలో 15, మెదక్‌లో 22, సంగారెడ్డిలో 9 పంచాయతీలు ఏర్పడ్డాయి. రెండు నెలల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించనున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి ఇంతకుముందే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్త పంచాయతీలకు అదే షెడ్యూల్‌లో ఎన్నికలు నిర్వహించడం సాధ్యమయ్యేనా అనే సందేహాలు తలెత్తుతున్నాయి.

పంచాయతీలకు కొత్త రూపు

కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పంచాయతీలకు సంబంధించి వార్డుల విభజన చేయాల్సి ఉన్నది. పాత పంచాయతీ నుంచి ఓటర్లు, భౌగోళిక విభజనకు కసరత్తు జరుగుతున్నది. ఓటర్లు, భౌగోళిక పరిస్థితుల ఆధారంగా వార్డుల విభజన చేయనున్నట్లు ఓ అధికారి తెలిపారు. త్వరలోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో గతంలో కొనసాగిన పంచాయతీలో ఉన్న రిజర్వేషన్లనే అమలు చేయాలని స్థానిక నేతలు కోరుతున్నారు. కానీ, ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి మార్గదర్శకాలు రాలేదని అధికార వర్గాలు తెలిపారు. దీంతో, కొత్త పంచాయతీలకు మిగిలినవాటితో పాటు ఎన్నికలు నిర్వహించడంపై ఉత్కంఠ నెలకొన్నది.







సిద్దిపేటలో కాంగ్రెస్ ఫ్లెక్సీని చింపేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, లాఠీచార్జి చేస్తున్న పోలీసులు

టెన్షన్.. టెన్షన్..

సిద్దిపేటలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫైట్

- అర్ధరాత్రి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఫ్లెక్సీలను చింపిన హస్తం నాయకులు
- ఇరు పార్టీల పోటాపోటీ ర్యాలీలు

సిద్దిపేట టౌన్, ఆగస్టు 17: సిద్దిపేట పట్టణంలో మొదటిసారి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య సాగిన గొడవతో పట్టణం అట్టుడికిపోయింది. దీంతో పట్టణంలోని పలు చౌరస్తాలు, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు, క్యాంపు కార్యాలయాల వద్ద భారీగా పోలీసులు మోహరించారు. పోటాపోటీగా ఫ్లెక్సీలను చింపివేయడం, తోపులాటలు, నినాదాలు, వాగ్వాదాలతో పట్టణంలో అలజడి నెలకొన్నది. 'రుణమాఫీ అయిపోయే.. నీ రాజీనామా ఏడబోయే' వంటి రాతలతో కూడిన హోర్డింగ్‌లను సిద్దిపేట పట్టణంలోని పలు చౌరస్తాల్లో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రాత్రి ఏర్పాటు చేయించారు. శుక్రవారం అర్ధరాత్రి ఫ్లెక్సీ ఏర్పాటు విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు స్థానిక బీజేఆర్ చౌరస్తా వద్దకు చేరుకుని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. వారిని పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంపు కార్యాలయం లోపలికి చొచ్చుకొని వెళ్లి కేసీఆర్, హరీశ్‌రావు ఫ్లెక్సీలను చింపివేశారు.

ఇరు వర్గాల ర్యాలీలు

విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థి విభాగం, యువజన విభాగం నాయకులు, హరీశ్‌రావు అభిమానులు శనివారం ఉదయం క్యాంపు కార్యాలయం నుంచి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి నాయకులు బీజేఆర్ చౌరస్తా వద్దకు చేరుకుని, ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తామంటూ అటు వైపు వెళ్తుండగా పోలీసులు అడ్డుకొని, వారిని అరెస్ట్ చేసి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు, హైదరాబాద్ మార్గంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చింపివేసి, కిందికి దిగుతున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని వెంటనే విడిచిపెట్టాలని బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ ఘటనపై ఇరు వర్గాలు పరస్పరం చేసుకున్నారు. పోలీసులు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మెదక్ పట్టణంలో
స్విమ్మింగ్‌పూల్, క్రికెట్ స్టేడియం

రాష్ట్ర క్రీడాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శివసేనారెడ్డి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న శివసేనారెడ్డి

మెదక్ అర్బన్, ఆగస్టు 17: మెదక్‌లో స్విమ్మింగ్ పూల్, క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషిచేస్తానని తెలంగాణ రాష్ట్ర క్రీడాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శివసేనారెడ్డి తెలిపారు. 10వ తెలంగాణ రాష్ట్ర బాలబాలికల అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ మెదక్‌లోని ఇందిరా గాంధీ స్టేడియంలో శనివారం ప్రారంభమయ్యాయి. పోటీలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ స్టేడియంలో సదుపాయాలను సద్వినియోగం చేసుకొని యువత క్రీడల్లో రాణించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. ప్రతీ జిల్లాకేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు కోసం 20 ఎకరాల స్థలాన్ని కేటాయించి, సదుపాయాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. జాతీయస్థాయిలో పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులకు ఉద్యోగం ఇచ్చేలా ప్రభుత్వం ప్రతిపాదనలు రూపొందిస్తోందన్నారు. కాగా, అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 33 జిల్లాల నుంచి 300 మంది హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, వెంకటరమణ, కార్యదర్శి మధుసూదన్, డీవైఎస్‌వో దామోదర్‌రెడ్డి, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో వర్షం

అత్యధికంగా సిద్దిపేట జిల్లా రామారంలో 8.1 సెంటీమీటర్లు

మెదక్ అర్బన్, ఆగస్టు 17: ఉమ్మడి మెదక్ జిల్లాలో శనివారం జోరు వర్షం కురిసింది. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజాజీవనం అస్తవ్యస్తంగా మారింది. రహదారులపైకి నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతంగా కాగా.. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అక్కడక్కడా ఈదురుగాలులు, ఉరుములతో కూడిన భారీ వర్షం పడింది. దాంతో పలు చోట్ల రోడ్లు జలమయమయ్యాయి. ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా సిద్దిపేట జిల్లా రామారంలో 8.1 సెంటీమీటర్ల వర్షం కురిసింది. మునిగడపలో 6.4 సెం.మీ., అంగడికిష్టాపూర్ 4.8 సెం.మీ., రాంపూర్ 4.4 సెం.మీ., సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు 5.4 సెం.మీ., కొండాపూర్ 5.3సెం.మీ., మగ్దూంపల్లె 4.1 సెం.మీ., రుద్రారం 4.1 సెం.మీ., మెదక్ జిల్లా రామాయంపేట 4.9 సెం.మీ., మెదక్ 4.6 సెం.మీ., శివనూర్ 4.2 సెంటీమీటర్ల వర్షం పాతం నమోదైంది.మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. మెదక్

(ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ) ప్రధాన కార్యాలయం: సంగారెడ్డి, తెలంగాణ రాష్ట్రం

వేలము ప్రకటన

ఇందుమూలముగా ఉమ్మడి మెదక్ జిల్లా రైతులకు మరియు ఖాతాదారులకు తెలియజేయడం ఏమనగా! బ్యాంకు వారిచే జప్తు చేయబడిన మోటార్ సైకిళ్ళు మరియు ట్రాక్టర్లు బ్యాంకు ఎక్స్‌టెన్షన్ కౌంటర్ (ఐ.బి ప్రక్కన) బ్రాంచి నందు **తేది: 21.08.2024,** బుధవారం ఉ.11.30గంటలకు ఉన్నది ఉన్నట్లుగా (యథాస్థితిలో) వేలం వేయబడునని తెలియపరచనైనది.

వేలం వేయబడే వాహనముల యొక్క వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

క్ర. సం	బాకీదారుని పేరు మరియు చిరునామా	PACS/ Branch	రిజిస్టర్ నెంబర్	మోటార్ సైకిల్ మరియు ట్రాక్టర్	కంపెనీ
1	శ్రీ జె.సుభాష్,తండ్రి: లక్ష్మణ్ నివాసము: బొమ్మారెడ్డి గూడెం మం.చౌటకూర్, జిల్లా:సంగారెడ్డి	పుల్‌కల్	TS15EJ 4004	మోటార్ సైకిల్	మహీంద్రా
2	శ్రీ.యం.సుధాకర్, తండ్రి: చింగ్యా నివాసము: బొమ్మారెడ్డి గూడెం మం.చౌటకూర్, జిల్లా:సంగారెడ్డి	పుల్‌కల్	Un Registered	మోటార్ సైకిల్	మహీంద్రా
3	శ్రీ.జె.పాంద్యా తండ్రి : చంద్రియ నివాసము: బొమ్మారెడ్డిగూడెం మం.చౌటకూర్, జిల్లా:సంగారెడ్డి	పుల్‌కల్	TS15 GTR 6399	మోటార్ సైకిల్ గ్లామర్	హీరో
4	శ్రీమతి కమలాబాయి, భర్త: గోవింద్ నివాసము: సుకల్‌తీర్థ్ తాండ మం.కంగ్టి, జిల్లా: సంగారెడ్డి	సిర్గాపూర్	TS15U 5108	ట్రాక్టర్	జాన్‌డీర్
5	శ్రీ వి.వసూరాం, తండ్రి :మంచ నివాసము: మెగ్యానాయక్ తండా మం.మనూర్, జిల్లా :సంగారెడ్డి	నారాయణ ఖేడ్	AP 23AD 1775	ట్రాక్టర్	మహీంద్రా
6	శ్రీ జె.పండరి, తండ్రి :రూప్‌సింగ్ నివాసము: గౌరీగి తాండ మం.కంగ్టి, జిల్లా:సంగారెడ్డి	సిర్గాపూర్	TS 15UC 0922	ట్రాక్టర్	జాన్‌డీర్
7	శ్రీ టి.రామయ్య, తండ్రి: మల్లయ్య నివాసము :బిజిలీపూర్ మం.వట్‌పల్లి, జిల్లా : సంగారెడ్డి	అల్లాదుర్గ్	AP 23 TN TR 8385	ట్రాక్టర్	మహీంద్రా
8	శ్రీ జె.గుండ,తండ్రి:మాణిక్ గుండ నివాసము:చినిగెపల్లి మం.న్యాల్‌కల్, జిల్లా: సంగారెడ్డి	న్యాల్‌కల్	Un Registered	ట్రాక్టర్	మహీంద్రా

వేలంలో పాల్గొనదలచిన వారు తప్పనిసరిగా ధరావత్తు డిపాజిట్ మోటార్ సైకిల్‌కు రూ. 20,000/- మరియు ట్రాక్టర్‌కు రూ. 50,000/- మా బ్యాంకు ప్రధాన కార్యాలయములో గాని, ఎక్స్‌టెన్షన్ కౌంటర్ బ్రాంచ్‌లో గాని చెల్లించి వేలంలో పాల్గొనాల్సిందిగా తెలియపరచనైనది.

షరతులు :

1. వేలంలో పాల్గొని విజేతగా నిలిచిన పాటదారుడు తక్షణమే 25% విధిగా చెల్లించవలెను.
2. వేలంలో పాల్గొనిన వారు వారం రోజులలోగా పాటపాడిన మొత్తాన్ని చెల్లించి వాహనమును స్వాధీనపరచుకొనవలెను.లేనిచో ముందుగా చెల్లించిన 25% తిరిగి ఇవ్వబడదు.
3. వాహనముల రిజిస్ట్రేషన్‌ను మార్పిడి చేసుకొనుటకు అయ్యే ఖర్చును పాటాదారుడే భరించవలెను.
4. సరైన ధర రానిచో వేలం వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు పూర్తి అధికారం బ్యాంకునకు కలదు.
5. డాక్యుమెంట్లు ఉన్నవి ఉన్నట్లుగా మాత్రమే ఇవ్వబడును.

తేది: 17.08.2024

సేల్ ఆఫీసర్

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., మెదక్

వరుణుడి కోసం 21 గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు

కల్హేర్, ఆగస్టు 17: వానాకాలం ప్రారంభమై రెండునెలలు కావస్తున్నా.. వర్షాలు కురియకపోవడం, పంటలు వేయకపోవడంతో ఆందోళన చెందుతున్న రైతులు, ప్రజలు భారమంతా దేవుళ్లపై వేసి ఇక నీవే దిక్కు అంటూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, జలాధివాసాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కల్హేర్‌కు చెందిన వందలాది మంది భక్తులు 11 గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో, మండల పరిధిలోని మార్డి గ్రామానికి చెందిన భక్తులు 21 గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో శనివావారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్హేర్‌లోని బద్రప్ప శివాలయంలోని శివలింగం, నంది విగ్రహాలను నీటితో పూర్తిగా నింపి ప్రత్యేక పూజల అనంతరం తెప్పను వదిలిపెట్టారు. అనంతరం సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లోని 11 గ్రామాల్లో కల్హేర్, 21 గ్రామాల్లో మార్డికి చెందిన భక్తులు హనుమాన్ ఆలయాల్లో బైకు ర్యాలీలతో వెళ్లి వర్షాలు కురిపించాలని వేడుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కల్హేర్‌లోని బద్రప్ప శివాలయంలో శివలింగం, నంది విగ్రహాలకు వరుణ జలాధివాసంతో పూజలు నిర్వహించిన దృశ్యం

FUN FESTIVAL IN THEATERS నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తార్నాక 70 - ఇసిఐఎల్ 6.15,9.15 | సెన్సేషన్ సస్పెన్షన్ - ఖైరతాబాద్ 6.30pm | స్వప్న 70 - కాటేదాన్ 9.00pm

GEETHA FILM DISTRIBUTERS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



RR MOVIES & RENUKA YELLAMMA FILMS THRO PRK FILMS 9154578901

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



వెడ్డింగ్ డైరీస్

GANESH BHARI 9296509333

DOUBLE ISMART DOUBLE ENTERTAINMENT
BLOCKBUSTER నేడే చూడండి



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.20,11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MASS MAHA BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విమల్ 70ఎంఎం ఎ/సి - బాలానగర్ | జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విమల్ 70 - బాలానగర్ | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి | మేఘా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
ఇంద్రనాగేంద్ర 70 - కర్నన్‌ఘాట్ | తార్నాక 70ఎంఎం - ఇసిఐఎల్ | సెన్సేషన్ సస్పెన్షన్ - ఖైరతాబాద్ | స్వప్న 70ఎంఎం - కాటేదాన్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



ఆకులు, పూలతో ఎకో ఫ్రెండ్లీ రాఖీ


చిన్నకోడూర్ గ్రామపంచాయతీ సిబ్బందికి ఎకో రాఖీలు కడుతున్న మహిళా సిబ్బంది


కోహెడలో స్టేట్‌బ్యాంకు ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎకో రాఖీ కడుతున్న డీపీవో దేవకీదేవి

సిద్దిపేట కలెక్టరేట్, ఆగస్టు 17: జిల్లాలో పర్యావరణ హితమైన రాఖీలను తయారీకి మహిళలు శ్రీకారం చుట్టారు. సహజంగా ప్రకృతిలో దొరికే మామిడాకులు, రావి ఆకులు, పువ్వులతో రాఖీలు తయారు చేస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి, పాఠశాల్లో విద్యార్థులకు, అంగన్‌వాడీ సెంటర్లలో చిన్నారులకు ఆకులు, పువ్వులతో తయారుచేసిన రాఖీలను కడుతున్నారు. గతేడాది ఎకో ఫ్రెండ్లీ రాఖీల తయారీపై మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఇటీవల స్వాతంత్ర్య వేడుకల్లో రోడ్డు రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ మనుచౌదరికి ఎకో ఫ్రెండ్లీ రాఖీలనే మహిళా ఉద్యోగులు కట్టారు. స్వచ్ఛతకు మారుపేరు ప్రకృతిలో దొరికిన పువ్వులు, ఆకులే సోదరీ, సోదరుల మధ్య ప్రేమానురాగాలకు చిహ్నం అని, పేద, ధనికుల మధ్య బేదం లేకుండా ప్రకృతి నుంచి సృష్టించినవే ఎకో రాఖీలని చెబుతున్నారు. ప్లాస్టిక్‌తో తయారయ్యే వస్తువులు పర్యావరణానికి, ప్రజలకు హాని కలిగిస్తున్నాయని జిల్లా పంచాయతీరాజ్‌శాఖ అధికారి దేవకీదేవి మహిళలను చైతన్యం చేస్తున్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఎకో ఫ్రెండ్లీ రాఖీలపైన కార్యక్రమాలు నిర్వహించి, అవగాహన కల్పిస్తున్నారు.


ఆకులు, పూలతో తయారుచేసిన రాఖీలు


మా తమ్ముళ్లకు ఎకో రాఖీలే కడతాను

స్వచ్ఛతకు మారుపేరు ప్రకృతిలో దొరికిన పువ్వులు. ఆకులతోనే సోదరులకు మహిళలు రాఖీలు కట్టాలి. గ్రామాల్లో సిబ్బందితో మహిళలకు అవగాహన కల్పించి ఎకో ఫ్రెండ్లీ రాఖీలు తయారుచేయిస్తున్నాం. రక్షాబంధన్ రోజు మా తమ్ముళ్లకు ఎకో రాఖీలే కడతాను. మా కూతురు కూడా ఎకో రాఖీలే కడుతుంది. మనం పర్యావరణానికి హాని కలుగకుండా చూడాలి.

- దేవకీదేవి, జిల్లా పంచాయతీరాజ్‌శాఖ అధికారి

ఎకో ఫ్రెండ్లీ స్వచ్ఛ రాఖీల తయారీ

చేర్యాల, ఆగస్టు 17: పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాఖీపౌర్ణమి పురస్కరించుకుని ప్లాస్టిక్, ఇతరత్రా వాటివి కాకుండా ఆకులు, పూలతో తయారు చేసిన రాఖీలను కట్టాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చేర్యాల మండల ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్‌అలీ తెలిపారు. చేర్యాల మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో అంగన్‌వాడీ, జీపీ సిబ్బందితో స్వచ్ఛరాఖీలు తయారు చేయించామని, ఈ విషయాన్ని ప్రజలకు వివరించి రాఖీ పండుగ రోజు స్వచ్ఛ రాఖీలు కట్టించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.



లబ్ధిదారుల నివేదికను అందించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు మంత్రుల ఆదేశం


వీడియో కాన్ఫరెన్స్‌లో మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అధికారులు

సంగారెడ్డి టౌన్/మెదక్ అర్బన్/సిద్దిపేట కలెక్టరేట్, ఆగస్టు 17: రాష్ట్రంలో ఇప్పటివరకు ఆమోదించిన ఆర్‌వోఎఫ్‌ఆర్ దరఖాస్తుల పట్టాలు లబ్ధిదారులకు చేరాయో.. లేదో నివేదిక అందించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కతో కలిసి పోడుభూములపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అర్హులకు పోడు పట్టాలు అందించేందుకు పటిష్ట కార్యాచరణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి, మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్, సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి, మెదక్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణ కట్టుదిట్టంగా నిర్వహించాలి

సంగారెడ్డి టౌన్/మెదక్ అర్బన్, ఆగస్టు 17: 1 జనవరి 2025ను ప్రామాణికంగా తీసుకొని ఓటరు జాబితా సవరణ కట్టుదిట్టంగా నిర్వహించి, 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరికీ ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని రాష్ట్ర ముఖ్యఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ సీఈవో కార్యాలయం నుంచి అదనపు సీఈవో లోకేష్‌కుమార్‌తో కలిసి ఓటరు జాబితాపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి, అదనపు కలెక్టర్ మాధురి, మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ట్రిపుల్ రోడ్డు భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్


మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట కలెక్టరేట్, ఆగస్టు 17: రిజనల్ రింగ్ రోడ్ భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. రెవెన్యూ అధికారులతో కలెక్టర్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్నసాగర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీవాసుల నష్టపరిహారం విషయంపై చర్చించారు. భూములు ఇచ్చిన ప్రతీ ఒక్కరికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలకు సూచించారు. గజ్వేల్ పట్టణంలోని నిర్మించిన రెండు పడకల ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే అందించాలన్నారు. ఈ వారంలో ఆర్డీవో నేతృత్వంలో ప్రస్తుతం ఇళ్లల్లో నివసిస్తున్న వారితో సమావేశం నిర్వహించి చర్చలు జరపాలని సూచించారు. జిల్లాలో ట్రిపుల్‌ఆర్ రోడ్డు కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, భూమి విలువను లెక్కకట్టడం కోసం కమిటీని వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆ కమిటీలో అదనపు కలెక్టర్, ఆర్డీవో, జాయింట్ రిజిస్టర్, అర్బన్‌లో మున్సిపల్ కమిషనర్, రూరల్‌లో జిల్లా పంచాయతీ అధికారి సభ్యులని తెలిపారు. ఈ సమీక్షలో సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, బన్సీలాల్, తహసీల్దార్ పాల్గొన్నారు.

ఇద్దరు పిల్లలతో సహా చెరువులో దూకి తల్లి ఆత్మహత్య

- కుటుంబ కలహాలే కారణం
- తల్లి, కూతురు మృతదేహాలు లభ్యం
- కుమారుడి మృతదేహం కోసం పోలీసుల గాలింపు


ఆత్మహత్యకు పాల్పడిన తల్లి మర్కంటి భానుప్రియ, కూతురు దీక్ష, కొడుకు వేదాన్ష్ ఆనంద్(ఫైల్)

మూడుచింతపల్లి, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు పిల్లలతో సహా తల్లి చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాద ఘటన మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రానికి చెందిన మర్కంటి భానుప్రియ(28) 15న రాత్రి భర్త స్వామితో గొడవపడి కుమారుడు దేవాన్ష్‌ఆనంద్(5), కూతురు దీక్ష(4)లతో కలిసి బయటకువెళ్లింది. రాత్రి వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో స్వామి మరుసటిరోజు ములుగు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా శనివారం సాయంత్రం ఓ మహిళ, ఇద్దరు పిల్లలతో కలిసి శామీర్‌పేట పెద్దచెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. గమనించిన స్థానికులు మహిళ, చిన్నారి మృతదేహాలను వెలికితీసి పోలీసులకు సమాచారమందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు వారి మృతదేహాలను పరిశీలించి ములుగుకు చెందిన మర్కంటి భానుప్రియ, చిన్నారి దీక్షగా గుర్తించారు. కుమారుడు దేవాన్ష్ ఆనంద్ మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

- చిన్నకోడూరు మండలం ఇబ్రహీంపూర్‌లో ఘటన


రజినీకాంత్(ఫైల్)

చిన్నకోడూరు, ఆగస్టు 17: చెట్టుకు ఉరేసుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ గ్రామానికి చెందిన పంతం లలిత, భూమయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. చిన్నకుమారుడు రజినీకాంత్(30) కిరాణాషాపు నిర్వహిస్తుండేవాడు. సుమారు నాలుగేళ్ల క్రితం రజినీకాంత్‌కు ఇదే గ్రామానికి చెందిన ఓ యువతితో వివాహం జరిపించాలని పెద్దల సమక్షంలో నిర్ణయమైంది. అయితే ఆ యువతి వేరే గ్రామానికి చెందిన వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకున్నది. కొద్దిరోజుల క్రితం ఆమె భర్త రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అప్పటి నుంచి యువతి తల్లిగారి గ్రామమైన ఇబ్రహీంనగర్‌లో ఉంటుంది. ఈ క్రమంలో ఆ యువతి, రజినీకాంత్ ఫోన్‌లో మాట్లాడుకుంటున్నారు. రజినీకాంత్‌కు కుటుంబసభ్యులు ఎన్ని పెళ్లి సంబంధాలు చూసినా నిరాకరిస్తున్నాడు. కాగా శుక్రవారం ఉదయం కిరాణాషాపునకు వెళ్లి వస్తానని తల్లితో చెప్పి రజినీకాంత్ బయటకు వెళ్లాడు. అయితే రజినీకాంత్ చనిపోతున్నానని, వాట్సాప్‌లో తనకు మెసేజ్ పెట్టాడని యువతి.. అదేరోజు మధ్యాహ్నం అతడి కుటుంబసభ్యులకు చెప్పింది. వారు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. శనివారం ఉదయం రజినీకాంత్ సోదరుడు శేఖర్ బావి వద్దకు వెళ్లి చూడగా.. ఓ చెట్టుకు తాడుతో ఉరేసుకుని మృతిచెంది కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించి, వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ బాలకృష్ణ తెలిపారు.

ప్రేమించిన అమ్మాయి పెళ్లికి ఒత్తిడి.. యువకుడి ఆత్మహత్య


భానుప్రసాద్(ఫైల్)

నిజాంపేట, ఆగస్టు 17: పెళ్లయిన అబ్బాయిని గతంలో ప్రేమించిన అమ్మాయి పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసింది. దీంతో మనస్తాపానికి గురైన యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. మండల కేంద్రానికి చెందిన కొమ్మాట భానుప్రసాద్(26) గతంలో ఇదే గ్రామానికి చెందిన అమ్మాయిని ప్రేమించాడు. వరుసలు కలవకపోవడంతో పెళ్లికి నిరాకరించిన తల్లిదండ్రులు మిరుదొడ్డి గ్రామానికి చెందిన రమ్యతో గతేడాది క్రితం వివాహం జరిపించారు. ఇప్పుడు ప్రేమించిన అమ్మాయి తనను కూడా పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసి వేధిస్తుండడంతో మనస్తాపానికి గురైన భానుప్రసాద్.. బయటకు వెళ్తున్నానని చెప్పి వెళ్లాడు. కుమారుడు ఎంతకీ తిరిగిరాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు చుట్టుపక్కల వెతికారు. శుక్రవారం రాత్రి తన వ్యవసాయ పొలం వద్ద ఉన్న చింత చెట్టుకు ఉరేసుకుని భానుప్రసాద్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి కొమ్మాట శ్యామల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.





వైఎస్సార్‌ను థర్డ్ బటన్ నొక్కిపైకి పంపించా..

- అవినీతిని అడ్డుకోడానికి మళ్లీ బటన్ నొక్కుతా
- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్


సంగారెడ్డిలో విలేకరులతో మాట్లాడుతున్న కేఏ పాల్

సంగారెడ్డి, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): వైఎస్సార్‌ను థర్డ్ బటన్ నొక్కి పైకి పంపించా.. అవినీతిని అడ్డుకునేందుకు మళ్లీ బటన్ నొక్కుతానని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో ఉన్న తమ చారిటీ సొసైటీ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తాను ప్రసంగాల ద్వారా సేకరించిన డబ్బులతో 1,200 ఎకరాలతో సొసైటీ ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో సుమారు 50 ఎకరాల పైచిలుకు డబుల్ రిజిస్ట్రేషన్లతో కబ్జాచేశారని ఆరోపించారు. ఈ విషయంపై ఎస్పీ రూపేష్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు చేపట్టడం లేదని అన్నారు. అందుకే సంగారెడ్డి కలెక్టర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసేందుకు వచ్చానని కేఏ పాల్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా అవినీతిని అరికట్టాలని సూచించారు. గతంలో థర్డ్ బటన్ నొక్కి రాజశేఖరరెడ్డితోపాటు ఇంకొందరిని పైకి పంపించానని... ఇప్పుడు మరోసారి బటన్ నొక్కాల్సిన అవసరం వచ్చిందని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డిని తమ్ముడిగా సంబోధించారు. రేవంత్‌రెడ్డి సీఎం అయిన వెంటనే తనను కలిశారని.. తన సహాయాన్ని అర్థించారని గుర్తుచేశారు. ఇప్పుడేమో తాను మెసేజ్‌లు చేసినా స్పందించడం లేదని, మాట తప్పారని దుయ్యబట్టారు. అమెరికా పర్యటనకు వెళ్లి ఖాళీ చేతులతో తిరిగొచ్చారని ఎద్దేవా చేశారు. తనను నమ్ముకుంటే ఇప్పటికిప్పుడే 100 కంపెనీలతో ఒప్పందం చేయిస్తానని వెల్లడించారు.

చార్మినార్ జోన్ సాధనే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్

మెదక్ అర్బన్, ఆగస్టు 17: చార్మినార్ జోన్ సాధనే లక్ష్యంగా దశల వారి ఉద్యమానికి సోదరసంఘాలతో కలిసి పని చేస్తామని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సంఘభవనంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మెదక్ జిల్లాను రాజన్నసిరిసిల్ల జోన్‌లో చేర్చడం ద్వారా ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు అనేక రకాలుగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం మెరిట్ ద్వారా చేపట్టే నియమాకాల్లో నిరుద్యోగులు వెనుకబడిపోతున్నారన్నారు. మెదక్ జిల్లా కంటే తక్కువ మెరిట్‌తో ఉన్న నిరుద్యోగులు చార్మినార్ జోన్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకమయ్యారన్నారు. విద్యార్థులకు స్థానిక, స్థానికేతర సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయన్నారు. ప్రభుత్వం చార్మినార్‌జోన్‌లో మెదక్ జిల్లాను చేర్చాలన్నారు. సమావేశంలో జిల్లా సహ అధ్యక్షుడు ఇక్బాల్‌పాషా, ఉపాధ్యక్షుడు ఫజులొద్దిన్, కార్యదర్శి శివాజీ, కిరణ్, విష్ణువర్ధన్‌రెడ్డి, గోపాల్, మెదక్, రామాయంపేట, యూనిట్ అధ్యక్షులు రామాగౌడ్, ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నగేష్ పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

నాగల్‌గిద్ద, ఆగస్టు 17: మండల పరిధిలోని కరస్‌గుత్తి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం డీసీహెచ్‌ఎస్ సంగారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించడంతో పాటు పరిశుభ్రతను పరిశీలించారు. వెంట వైద్యులు అనురాధ, స్వప్న, సూపర్ వైజర్ గురుస్వామి, సిబ్బంది ఉన్నారు.

'ఆటిజం' బాధితులకు రేపు ఉచితఆరోగ్య శిబిరం

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 17 : ఆటిజం వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం ఈ నెల 19 వ తేదీన సంగారెడ్డి జిల్లా కోర్టు సమీపంలోని సహారా ఇన్‌క్లూజీవ్ ఆస్పత్రిలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ ఎండీ మఠం శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ న్యూరాలజిస్ట్, పీడియాట్రిక్స్ వైద్యుల సమక్షంలో వైద్య చికిత్సలు అందించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆటిజం బాధిత పిల్లల కుటుంబీకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాఠశాలల్లో ముందస్తు రాఖీపౌర్ణమి వేడుకలు


మనోహరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రాఖీ కడుతున్న విద్యార్థులు


వెల్దుర్తిలోని పాఠశాలలో రాఖీలు కట్టుకుంటున్న చిన్నారులు


చిలప్‌చెడ్: నవభారతి మోడల్‌స్కూల్ లో రాఖీలు కట్టుకుంటున్న విద్యార్థులు


కల్హేర్: సిర్గాపూర్‌లోని జడ్పీ హెచ్‌ఎస్‌లో రక్షాబంధన్ వేడుకలు

రాఖీ పండుగను పురస్కరించుకుని మెదక్, సంగారెడ్డి జిల్లాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం ముందస్తు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీవిద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నతనంలోని విద్యార్థుల్లో సోదర సోదరీ భావం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహద పడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

మనోహరాబాద్, ఆగస్టు 17: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో రక్షబంధన్ కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండలంలో రంగాయపల్లి, కూచారం, ఉన్నత పాఠశాలల్లో రక్షబంధన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్వయం సేవకులు వెంకటిరెడ్డి, అనిల్, అరవింద్, గణేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● టేక్మాల్: బొడ్మాట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు నీవునాకు రక్ష, నేను నీకు రక్ష ఇద్దరం కలిసి దేశానికి రక్ష అని ఘనంగా రాఖీ పండుగ జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు అశోక్‌కుమార్, నాగరాణి, లత, కృష్ణ, దశరథ్ పాల్గొన్నారు.

● చేగుంట: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు శనివారం ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు రాఖీలు కటుకొని పరస్పరం పండుగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు .

● చిలప్‌చెడ్, ఆగస్టు 17: మండలం పరిధిలోని జగ్గంపేట ప్రాథమిక పాఠశాల, నవభారతి పాఠశాలలో విద్యార్థులు శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రక్షాబంధన్ పాటలు పాడారు. అనంతరం విద్యార్థులచే సామూహిక రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బాల్‌సింగ్, శ్రీకాంత్ నవభారతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

● మనోహరాబాద్: మనోహరాబాద్ మండల కేంద్రంలోని గౌతోజీగూడా, ముప్పిరెడ్డిపల్లి గ్రామాల్లోని అంగన్వాడిలలో చిన్న పిల్లలకు రాఖీ ప్లాస్టిక్ వద్దు ప్రకృతి ముద్దు అంటూ చిన్నారులకు రక్షాబంధనం నిర్వహించారు. చెట్ల ఆకులతో, పువ్వులతో చేసిన రాఖీలను చిన్నారులకు కట్టారు.

● వెల్దుర్తి: మండల కేంద్రమైన వెల్దుర్తిలోని బాష్యం విద్యామందిర్ అవరణలో విద్యార్థులు రాఖీలు కట్టుకుని పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు రాఖీ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

● కల్హేర్: సిర్గాపూర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులతో విద్యార్థులకు ఉపాధ్యాయులు రాఖీలు కట్టించారు.


చేగుంట: పాఠశాలలో వృతాకారంలో కూర్చొని రాఖీలు కట్టుకుంటున్న విద్యార్థులు

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి బలవన్మరణం

మెదక్ కల్చరల్, ఆగస్టు 17: ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మెదక్ మండలం శివాయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మెదక్ రూరల్ ఎస్‌ఐ మురళి తెలిపిన వివరాల ప్రకారం.. శివాయపల్లి గ్రామానికి చెందిన చాకలి నవీన్(30) కుటుంబంతో సహా జీవనోపాధి కోసం హైదరాబాద్ మేడ్చల్‌కు వలస వెళ్లి అక్కడ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మృతుడి భార్య శిరీష, ముగ్గురు పిల్లలు హర్షవర్ధన్, రుచిత, నిశ్వేత, తల్లి నర్సమ్మతో పాటు అందరూ కలిసి మేడ్చల్‌లో నివాసం ఉంటున్నారు. నవీన్ గురువారం శివాయిపల్లి గ్రామానికి వచ్చి రాత్రి భార్య పిల్లలతో సహా అందరూ ఇంట్లోనే నిద్రించారు. మరునాడు వేకువజామునే నాలుగు గంటల ప్రాంతంలో భార్య లేచి చూసేసరికి నవీన్ కనిపించలేదు. ఇంట్లో వెతకగా ఒక గదిలో చీరతో ఉరేవేసుకొని చనిపోయినట్లు మృతుడి భార్య తెలిపింది. భార్య పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య


లక్ష్మణ్(ఫైల్)

మునిపల్లి, ఆగస్టు 17: కడుపునొప్పి భరించలేక ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన శనివారం అల్లాపూర్‌లో చోటుచేసుకుంది. ఏఎస్‌ఐ ఏసయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన హరిజన్ లక్ష్మణ్(36) కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. శనివారం కడుపునొప్పి భరించలేక ఇంట్లో ఉన్న పురుగుల మందును తాగాడు. దీంతో కడుపులో మంట తట్టుకోలేక కేకలువేయడంతో, గమనించిన కుటుంబ సభ్యులు సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఏఎస్‌ఐ తెలిపారు. మృతుడి భార్య అనిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

చోరీ కేసుల్లో నిందితుల అరెస్టు


ఖేడ్ పీఎస్‌లో వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌ఐ విద్యాచరణ్‌రెడ్డి

నారాయణఖేడ్,ఆగస్టు 17: రెండు చోరీ కేసుల్లో ఖేడ్‌పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చారు. ఖేడ్ ఎస్‌ఐ విద్యాచరణ్‌రెడ్డి, ఏఎస్‌ఐ సుధాకర్‌తో కలిసి శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ మేరకు ఖేడ్ మండలం ర్యాకల్‌కు చెందిన పంచగామ సుశీల ఈ నెల 14న ఇంటికి తాళం వేసి పొలానికి వెళ్లింది. సాయంత్రం వచ్చేసరికి ఇంటి తాళంపగుల గొట్టి ఉండగా, ఇంట్లోని 24 గ్రాముల బంగారం, 40 తులాల వెండి ఆభరణాలు అపహరణకు గురైనట్లు గుర్తించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామన్నారు. శనివారం మన్సూర్‌పూర్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టగా ఆటోలో ర్యాకల్‌కు చెందిన ఈడ్గి పండరిగౌడ్ పోలీసులను చూసి పారిపోవడంతో, వెంబడించి పట్టుకొని విచారించగా ర్యాకల్‌లో చోరీ చేసిన విషయాన్ని అంగీకరించినట్లు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిపై గతంలో ఖేడ్‌పోలీస్ స్టేషన్‌లో రెండు, హైదరాబాద్‌లో ఓ చోరీకేసు ఉంద ఎస్‌ఐ వివరించారు. అదేవిధంగా.. మండలపరిధిలోని సత్యగామకు చెందిన హట్కర్ యాదవరావు తన ఇంటి ముందు నిలిపి ఉంచిన టీవీఎస్ ఎక్సెల్ వాహనం ఈ నెల 15న రాత్రి చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరక పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం ఖేడ్ శివారులోని పంచగామ కమాన్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో బైక్‌పై వస్తున్న మనూరు మండలం తుమ్మూరుకు చెందిన బేగరి లక్ష్మయ్యను నిలిపి వాహనాన్ని పరిశీలించగా చోరీకి గురైన వాహనంగా గుర్తించారు. వెంటనే అతడిని అరెస్టు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిపై గతంలో ఏడు చోరీ కేసులు ఉండగా, మనూరులో ఓ వాహనం చోరీ కేసులో రిమాండ్‌లో ఉండి, ఈ నెల 10న జైలు నుంచి వచ్చి మళ్లీ చోరీకి పాల్పడ్డాడన్నారు. రెండు కేసుల్లో నిందితులను అరెస్టు చేసి, స్థానిక కోర్టులో హాజరు పర్చామన్నారు.

'పుట్టిన ప్రతి బిడ్డకూ టీకా ఇప్పించాలి'

చేగుంట, ఆగస్టు 17 : చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం వైద్య సిబ్బంది వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం చేపట్టారు. మండలంలోని కర్నాల్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమానికి వ్యాధి నిరోధక జిల్లా వైద్యురాలు మాధురి(డీఐవో) సందర్శించి వైద్య సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ మెదలుకొని ఐదేళ్ల వరకు దఫాలవారీగా వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. దీంతో బిడ్డలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. వెంట డాక్టర్ అనిల్ కుమార్, సీహెచ్‌వో సంపతి, ఏఎన్‌ఎం రూపాదేవి, ఆశావర్కర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సంపూర్ణ రుణమాఫీ జరగలేదు: శశిధర్‌రెడ్డి

చిన్నశంకరంపేట, ఆగస్టు 17: కాంగ్రెస్ ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీతో రైతులకు సంపూర్ణ రుణమాఫీ కాలేదని మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రతీ రైతుకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. రుణమాఫీ చాలామందికి వర్తించలేదని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన మాటకు కాంగ్రెస్ కట్టుబడి ఉండి ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపచేయాలని ప్రభుత్వాని ఆయన డిమాండ్ చేశారు. రైతుల కోసం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రుణమాఫీ హెల్ప్‌లైన్ సరళిని పరిశీలించారు. నేటి వరకు ఒక లక్షా 20 వేల దరఖాస్తులను పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగేష్ ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్.

'ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'

అల్లాదుర్గం, ఆగస్టు 17 : పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేషారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను తహసీల్దార్ సతీష్ కుమార్‌తో కలసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకుల బాలకిషన్, బలరాం, నర్సింహరెడ్డి, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

'బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను ఆపాలి'

కల్హేర్, ఆగస్టు 17: బంగ్లాదేశ్‌లో నివసిస్తున్న హిందువులపై దాడులను ఆ దేశ పౌరులు అపాలని, హిందువులను భారత ప్రభుత్వం రక్షించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండల పరిధిలోని బాచేపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి యువకులు ర్యాలీ నిర్వహించారు. సేవ్ హిందూస్ ఇన్ బంగ్లాదేశ్ రాసి ఉన్న బ్యానర్‌ను ప్రదర్శిస్తూ గ్రామంలో నుంచి ర్యాలీగా 161వ జాతీయ రహదారి పైకి చేరుకున్నారు. నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

గిరిజన గురుకుల ఫైన్‌ఆర్ట్స్ పాఠశాల, కళాశాలలో ఖాళీల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

నర్సాపూర్, ఆగస్టు 17: నర్సాపూర్‌లోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల ఫైన్‌ఆర్ట్స్ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పలు తరగతుల్లో సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ రవి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024-25 విద్యాసంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 20 సీట్లు, బీపీసీలో 11 ఖాళీలు ఉండగా 9వ తరగతిలో 30 ఖాళీలు ఉన్నాయన్నారు. వీటిని భర్తీ చేయడానికి ఎస్టీ, ఎస్సీ బీసీ విద్యార్థుల నుండి దరఖాస్తులు తీసుకుంటున్నట్లు ఆసక్తిగల వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో తల్లిదండ్రులను తీసుకుని ఈ నెల 20వ తేదీన నర్సాపూర్‌లోని గురుకులంలో సంప్రదించాలని సూచించారు.

● జిన్నారం, ఆగస్టు 17: జిన్నారం ఎస్టీ గురుకుల పాఠశాల, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటనారాయణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 5నుంచి 9వ తరగతి వరకు, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బీపీసీలో ఈ నెల 19న సీట్ల భర్తీకి పాఠశాల వద్ద స్పాట్‌అడ్మిషన్లు నిర్వహిస్తున్నామన్నారు.

కోర్పోలులో నలుగురు విద్యార్థులకు నగదు అందజేత

పుల్‌కల్, ఆగస్టు 17: చౌటకూర్ మండలం కోర్పోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులు నగదు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదోతరగతి ఫలితాల్లో 9.7 జీపీఏ సాధించి ట్రిబుల్ ఐటీకి ఎంపికైన పుర్ర సౌజన్యకు రూ.10వేలు, 9.3 సాధించిన సానియా, బీ.వైష్ణవి, బీ.అన్వేష్‌లకు రూ.3,500 నగదుతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. పదో తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు 9కి పైగా జీపీఏ సాధించడంతో నగదు అందజేసేందుకు గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పుట్టి మోహన్‌ముదిరాజ్ ముందుకు వచ్చారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నలుగురు విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.అడివప్ప, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన


హత్నూర వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, రైతులు

హత్నూర, ఆగస్టు 17: మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆందోళన చేపట్టారు. శనివారం హత్నూర గ్రామంతో పాటు పరిసర గ్రామాల రైతులు రుణమాఫీ కోసం బ్యాంకుకు వెళ్తే.. వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్లి తెలుసుకోవాలని చెప్పడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు వ్యవసాయశాఖ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ అధికారులు ఎవరూ లేకపోవడంతో ఎవరిని అడగాలో తెలియక ఆందోళన చేపట్టారు. రెండు, మూడు రోజులుగా వ్యవసాయశాఖ

● అందుబాటులో లేని అధికారులు

కార్యాలయానికి వచ్చి వెళ్తున్నా అధికారులు ఎవరూ అందుబాటులో ఉండడం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఆరోపించారు. ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రకటించడంతో తమకు ఎంత మాఫీ అయిందో తెలుసుకుందామంటే బ్యాంకుల్లో సక్రమంగా చెప్పడం లేదని, వ్యవసాయ శాఖ అధికారులు అడుగుదామంటే అందుబాటులో ఉండడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళనలో హత్నూర గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నల్లోళ్ల పెంటయ్య, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు. కాగా అధికారులు అందుబాటులో లేని విషయమై మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్‌ను సంప్రదించగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు గ్రామాల్లో పంట నమోదు చేసుకోవడానికి క్షేత్రస్థాయిలో పర్యటించేందుకు వెళ్లినట్లు చెప్పారు. మధ్యాహ్నం తర్వాత కార్యాలయంలో అందుబాటులో ఉంటున్నారని చెప్పారు. కోర్టు పనిపై తాను వెళ్లినట్లు ఏవో వివరించారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి: మాణిక్‌రావు

జహీరాబాద్, ఆగస్టు 17: గ్రామాల్లో, పట్టణాల్లో వివిధ శాఖల్లో పనిచేసే అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు పేర్కొన్నారు. శనివారం ఆయన జహీరాబాద్ పట్టణంలోని ఇంద్రప్రస్థాన్, తదితర లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంసీజన్‌లో అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరదనీరు, మురుగునీరు సాఫీగా వెళ్లేలా చూడాలని అధికారులకు సూచించారు. మురుగుకాలువలను, వీధులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ పెంటారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


జహీరాబాద్‌లో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మహిపాల్‌రెడ్డి


గుమ్మడిదల రైతువేదికలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం/గుమ్మడిదల, ఆగస్టు 17: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం జిన్నారం రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన 117మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ రోజారాణి, మాజీ జడ్పీటీసీ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా గుమ్మడిదలలోని రైతువేదికలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. శనివారం స్థానిక రైతువేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో దాదాపు 90 మంది లబ్ధిదారులకు రూ. 90,10,400 విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ గంగాభవాని, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

20 న సదరం స్లాట్ల కేటాయింపు

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 17: దివ్యాంగులను గుర్తించే సదరం క్యాంపును ఈ నెల 27న నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో గాయత్రీదేవీ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత స్లాట్లు ఈ నెల 20 వ తేదీన కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. మీసేవలో స్లాట్ బుక్ చేసుకుని సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిర్వహించే సదరం క్యాంపునకు ఉదయం 10 గంటల వరకు హాజరుకావాలని ఆమె కోరారు.

రైస్ మిల్లింగ్ పరిశ్రమను ఆదుకోవాలి


రాష్ట్ర అధ్యక్షుడు పాడి గణపతిరెడ్డిని, నూతన జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి వీరేశంను సన్మానిస్తున్న జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్

మెదక్ అర్బన్, ఆగస్టు 17: తీవ్ర సంక్షోభంలో ఉన్న రైస్‌మిల్లింగ్ పరిశ్రమను ఆదుకోవాలని రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పాడి గణపతిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఏరియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో శనివారం నిర్వహించిన మెదక్ జిల్లా రా రైస్ మిల్లర్స్ అసోసియేస్ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైస్ ఇండస్ట్రీ అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. గోదాముల కొరతతో 2021-23 కాలంలో రైస్ మిల్లర్లు ఎంతో నష్టపోయారని, వేలాది క్వింటాళ్ల ధాన్యం ముక్కిపోయిందన్నారు. 125 శాతం పెనాల్టీతోపాటు 12 శాతం ఇంట్రెస్ట్ చెల్లించాలని ప్రభుత్వం ఒత్తిడి చేయడం సరి కాదన్నారు. ఒత్తిడితో ఏం చేయాలో తెలియక ఇద్దరు వ్యాపారులు గుండెపోటుతో మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమ అయిన రైస్ ఇండస్ట్రీపై ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, పరిశ్రమను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రా రైస్ మిల్లర్స్ జిల్లా అధ్యక్షుడిగా ఉట్కూరి వీరేశం

రాష్ట్ర అధ్యక్షుడు గణపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మిల్లర్స్ ప్రతిపాదన మేరకు మెదక్ జిల్లా రా రైస్ మిల్లర్స్ అసోసియేస్ అధ్యక్షుడిగా ఉట్కూరి వీరేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం రాష్ట్ర, జిల్లా అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్, తూప్రాన్, నర్సాపూర్, రామాయంపేట, వెల్దుర్తి, చేగుంట, పాపన్నపేట, శివ్వంపేట, నార్సింగి రైస్ మిల్లర్స్ రమేష్, గౌత శేఖర్, పురోషోత్తం, అశోక్, లక్ష్మణ్, వెంకటేశం, శ్రీనివాస్, రాజేందర్, నాగేందర్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

'గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం'

కొండాపూర్, ఆగస్టు 17: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్‌రెడ్డి పాలక వర్గం పనిచేస్తుందని సంగారెడ్డి ఆత్మాకమిటీ చైర్మన్ ప్రభు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని దొబ్బకుంట లో రూ.5లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గొల్లపల్లి పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీలు నర్సింహరెడ్డి, లక్ష్మీకిషన్‌నాయక్, నాయకులు వెంకట్‌రెడ్డి, తాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పెద్దశంకరంపేట, ఆగస్టు 17: మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను శనివారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అందజేశారు. పేట మండల పరిధిలోని కమలాపూర్ గ్రామానికి చెందిన కలాలి నాగమణికి రూ.60వేలు, కమలాపూర్ తండాకు చెందిన రూపులనాయక్‌కు రూ.42 వేలు, లక్ష్మాపూర్‌కు చెందిన గంగారాములకు రూ.20 వేలు, మహేందర్‌కు రూ.60వేల చెక్కులను వైద్యశాల ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు.

మా చిత్రంలో నటించే అవకాశం

★ శ్రీ వెంకట లక్ష్మీనరసింహ ప్రొడక్షన్స్‌లో బాబా భాస్కరరెడ్డి చిత్రం సెప్టెంబర్ 19న రామానాయుడు స్టూడియోలో షూటింగ్ ప్రారంభం. అన్ని వయసుల కొత్త వారికి యాక్టింగ్ ఫ్రీగా నేర్పిస్తున్నాం. మా సినిమాలో అవకాశం ఇస్తున్నాం. ఆసక్తి గలవారు కలర్ ఫోటోలు మా వాట్సప్ నెం.7981403355కు పంపండి. ఫిలింనగర్ Hyd. వరసింహారెడ్డి డైరెక్టర్. AJH-002570

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

వైద్యసిబ్బంది నిరసన ర్యాలీలు


తూప్రాన్ ఆసుపత్రి వద్ద వైద్యుల నిరసన


రామాయంపేటలో వైద్యుల ర్యాలీ


పెద్దశంకరంపేటలో ప్రైవేటు వైద్యుల నిరసన

తూప్రాన్/ రామాయంపేట/పెద్దశంకరంపేట/హవేళిఘణపూర్/నర్సాపూర్/నారాయణఖేడ్ , ఆగస్టు 17: కోల్‌కతాలోని ఆర్జీకర్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచారానికి వ్యతిరేకంగా శనివారం మెదక్, సంగారెడ్డి జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు, సిబ్బంది నిరసన ర్యాలీలు నిర్వహించారు. నేరస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఐఎంఏ పిలుపుమేరకు తూప్రాన్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు ఆస్పత్రి బయటకు వచ్చి కొంతసేపు నిరసన తెలిపారు. రామాయంపేట పట్టణంలో వైద్య సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పాత హైవే మీదుగా నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. పెద్దశంకరంపేటలో ప్రైవేటు వైద్యశాలల వైద్యులతో పాటు ప్రథమ చికిత్స కేంద్రాలను మూసివేసి ప్లకార్డులతో రోడ్లపై నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రమైన హవేళిఘణపూర్ చౌరస్తాలో మండల పీఎంపీ డాక్టర్ల సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది మధ్యాహ్నం సమయంలో ఆసుపత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. నారాయణఖేడ్‌లో ప్రైవేటు వైద్యులు, ఆర్ఎంపీ, పీఎంపీలు, ఏఐఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థినులు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పొట్టి శ్రీరాములు చౌక్ వద్ద హత్యాచారానికి గురైన వైద్యురాలి ఆత్మశాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.


హవేళిఘణపూర్‌లో పీఎంపీల నిరసన ర్యాలీ


నర్సాపూర్ ఆసుపత్రి వద్ద వైద్య సిబ్బంది నిరసన


నారాయణఖేడ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలు, ప్రైవేటు వైద్యులు

హరీశ్‌రావు కార్యాలయంపై దాడి పట్ల ఖండనలు

పటాన్‌చెరు, ఆగస్టు 17: బీఆర్ఎస్ అగ్రనేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం పిరికిపందల చర్య అని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, పటాన్‌చెరు మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్ విమర్శించారు. శనివారం పటాన్‌చెరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో సహా ఎండగడుతున్నారన్న అక్కసుతోనే దాడులకు ఉసిగొల్పుతున్నారని విమర్శించారు.

● నారాయణఖేడ్, ఆగస్టు 17: దాడుల సంస్కృతి సరైంది కాదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం నారాయణఖేడ్‌లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖేడ్ మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయిరవీందర్‌నాయక్, తదితర బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సిద్దిపేటలో మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్‌శ్రేణుల దాడిని ఈ సందర్భంగా వారు తీవ్రంగా ఖండించారు.

● నర్సాపూర్, ఆగస్టు 17: మాజీ మంత్రి హరీశ్‌రావు అధికారిక క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడికి పాల్పడినా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం విడ్డూరంగా ఉందన్నారు.

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.5282/1984 తేది: 30.04.1984 (లింక్ డాక్యుమెంట్) మెదక్ టౌన్‌లో పోయినది. ఎవరికైనా దొరికినచో బొగ్గు వెంకట సుబ్బారెడ్డి, సెల్ నం: 9505151255 వారికి తిరిగి ఇవ్వగలరని అభ్యర్థన.

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మెదక్ జిల్లా మరియు మండలం, మెదక్ మున్సిపాలిటీ, మెదక్ టౌన్, వడ్డెర ఇండ్ల దగ్గర, మెదక్‌లోని పిల్లికొట్యాల శివారు, రెయిన్‌బో సిటీ వద్దగల టీ.ఎల్.పి.నం.0010 / ఎల్‌ఓ / 3053 / 2022లోని 236.00 చ.గజాల విస్తీర్ణం గల ప్లాట్ నం.131 కలిగిన ఖాళీ స్థలానికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.1635/2023 తేది: 29.04.2023 (లింక్ డాక్యుమెంట్) మెదక్ టౌన్‌లో పోయినది. ఎవరికైనా దొరికినచో

సింగివార్ వెంకటేశం,
సెల్ నం: 9030344209
వారికి తిరిగి ఇవ్వగలరని అభ్యర్థన.